VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
సోమవారం 22 ఏప్రిల్ 2024
సంపుటి.01 సంచిక.272

# ఖమ్మం టికెట్ లొల్లి మళ్లీ ఢిల్లీకి!

**ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కథ మళ్లీ మొదటికొచ్చింది. అభ్యర్థి ఎంపికపై జిల్లా నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవటం ఏఐసీసీకి తలనొప్పిగా మారింది. ఖమ్మం కాంగ్రెస్‌లో ముగ్గురు కీలక నేతల ఆధిపత్య ధోరణి మధ్య ఎంపీ అభ్యర్థి ఖరారు కాలేదు.**

**హైదరాబాద్:** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కథ మళ్లీ మొదటికొచ్చింది. అభ్యర్థి ఎంపికపై జిల్లా నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవటం ఏఐసీసీకి తలనొప్పిగా మారింది. ఖమ్మం కాంగ్రెస్‌లో ముగ్గురు కీలక నేతల ఆధిపత్య ధోరణి మధ్య ఎంపీ అభ్యర్థి ఖరారు కాలేదు. దీంతో విజయావకాశాలు తగ్గిపోతున్నాయని పార్టీ శ్రేణులు ఒకవైపు, నామినేషన్ల దాఖలుకు గడువు దగ్గర పడుతున్నదని అధిష్ఠానం ఇంకోవైపు ఆందోళనకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు (ఒకరు డిప్యూటీ సీఎం) వెంటనే ఢిల్లీ రావాలని ఏఐసీసీ నుంచి పిలుపు వచ్చినట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం. ఆ ముగ్గురు.. అభ్యర్థి ఎంపికపై ఏకాభిప్రాయంతో హస్తినకు వెళ్తారా? లేదా నిర్ణయాన్ని మీరే తేల్చుండని ఏఐసీసీకి వదిలేస్తారా? అనేది ఇప్పుడే చెప్పలేమని జిల్లా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**అసలేం జరిగిందంటే..**

ఖమ్మం ఎంపీ టికెట్‌ను తమ కుటుంబ సభ్యులకే ఇవ్వాలని జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రయత్నిస్తున్నారు. ఈ మూడు కుటుంబాలకు కాకుండా వేరే వ్యక్తికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం తేల్చి చెప్పింది. దీంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురాంరెడ్డి పేరు తెరపైకి వచ్చింది.అయితే, తమ కుటుంబసభ్యులకు టికెట్ ఇవ్వబోమని.. మళ్లీ పొంగులేటి వియ్యంకుడు రఘురాంరెడ్డికి టికెట్ ఎలా ఇస్తారని భట్టి, తుమ్మల తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలిసింది. పైగా 2014 ఎంపీ ఎన్నికల్లో తప్ప (వైసీపీ తరపున పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి) ఖమ్మం నుంచి రెడ్డి సామాజికవర్గానికి చెందిన అభ్యర్థి గెలిచిన చరిత్ర లేదని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో భట్టి విక్రమార్క తన వాదనను గట్టిగా వినిపించినట్టు సమాచారం.

**మండవను తెరపైకి తెచ్చిన రేవంత్**

ఈ పంచాయితీని తనకు అనుకూలంగా మలచుకొని సీఎం రేవంత్ రంగంలోకి దిగి.. నిజామాబాద్ జిల్లాకు చెందిన మండవ వెంకటేశ్వర్‌రావు పేరు తెరపైకి తీసుకొచ్చారు. మండవ తన సామాజికవర్గానికి చెందటంతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు పలికారు. ఖమ్మం ఎంపీ అంటేనే కమ్మల సీటు అని, గతంలో ఇదే సామాజికవర్గానికి చెందిన నాదెండ్ల భాస్కర్‌రావు, రేణుకాచౌదరి, నామా నాగేశ్వర్‌రావు, తమ్మినేని వీరభద్రం గెలిచిన చరిత్రను అధిష్ఠానం ముందు పెట్టినట్టు తెలిసింది. ఈ పంచాయితీలో వేరే వ్యక్తి పేరు తెరపైకి రావటంతో కంగుతిన్న భట్టి, పొంగులేటి ఏకమై మండువ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలిసింది.

ఇస్తే గిస్తే జిల్లాకు చెందిన వ్యక్తికి టికెట్ ఇవ్వాలి కానీ, నాన్‌లోకల్ అయిన మండవకు టికెట్ ఇస్తే అసలుకే ఎసరు వస్తుందని, గెలవడం కష్టమని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లటంతో కథ మళ్లీ మొదటికొచ్చింది.



# మోదీకి ఓట్లడిగే హక్కులేదు..

**భాజపా చెరలో రాజ్యాంగ వ్యవస్థలు**
**కవిత బెయిల్ కోసం భాజపాకు భారాస పరోక్ష మద్దతు**
**నాతో పాటు సీఎం పదవికి కోమటిరెడ్డి వెంకటరెడ్డికే అర్హత ఉంది**
**భువనగిరి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**తెలంగాణ అవతరణను పార్లమెంటులో అవమానించిన ప్రధాని మోదీకి రాష్ట్రంలో ఓట్లడిగే హక్కు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.**

**రాష్ట్ర ఏర్పాటును పార్లమెంటులో అవమానించారు**

నల్గొండ: తెలంగాణ అవతరణను పార్లమెంటులో అవమానించిన ప్రధాని మోదీకి రాష్ట్రంలో ఓట్లడిగే హక్కు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఏర్పాటే తప్పన్నట్లుగా మోదీ మాట్లాడారని.. దీనిపై భాజపా నాయకులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ ఏనాడూ స్పందించలేదని విమర్శించారు. రాష్ట్రానికి యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలను ఇవ్వలేదని.. అందుకు భాజపాకు ఓటేయాలా అని ప్రశ్నించారు. దేశంలో మోదీ దెబ్బకు ప్రజాస్వామ్యం కుప్పకూలిందన్నారు. ఎన్నికల సంఘం, సీబీఐ, ఈడీ లాంటి రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ భాజపా చెరబట్టిందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణకు కేంద్రంలో ఇండియా కూటమిని గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీలో పార్టీ దెబ్బతింటుందని తెలిసినా.. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసిందని చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15లోపు రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో తన పాలనలో కేసీఆర్ విధ్వంసం సృష్టించారని ధ్వజమెత్తారు. ఆయన కుమార్తె కవితకు బెయిల్ కోసం భువనగిరిలో భాజపా అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు భారాస మద్దతు ఇస్తోందని రేవంత్ ఆరోపించారు. ప్రస్తుత ఎన్నికల్లో భారాసకు ఒక్క స్థానం వచ్చినా మోదీకి తాకట్టు పెడతారని మండిపడ్డారు. ఆదివారం భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలతో కలిసి సీఎం పాల్గొన్నారు. పట్టణంలోని వినాయక్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. "గత పదేళ్లుగా మోదీ, కేసీఆర్‌లు అంటకాగారు.

నోట్లరద్దుతో పాటు జీఎస్టీ లాంటి అన్ని బిల్లులకు పార్లమెంటులో భాజపాకు కేసీఆర్ మద్దతిచ్చారు. కేసీఆర్ తన పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలన్నీ గత ప్రభుత్వంలో ఆయన బంధువులకే దక్కాయి. 30 లక్షల మంది నిరుద్యోగులు టీఎస్‌పీఎస్సీలో నమోదు చేసుకుంటే పరీక్షలు నిర్వహించలేక పిల్లల ఆత్మహత్యలకు కారణమయ్యారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాదు రైతులను టచ్‌చెయ్ రేవంత్



**ఆరు గ్యారెంటీలను టచ్‌చెయ్..**
**మాటతప్పడం, అబద్ధాలాడటం నీ నైజం**
**అబద్ధాల్లో నీకు ఆస్కార్ ఇయ్యాలె.. రైతులకు నువ్వు క్షమాపణ చెప్పాలె**
**ఇందిరాగాంధీ మోసం చేస్తే.. మెదక్‌ను కేసీఆరే అభివృద్ధి చేసిండు**
**నిన్ను మెదక్‌కు రప్పించిన ఘనత కూడా కేసీఆర్‌దే: హరీశ్‌రావు ధ్వజంబీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేసిన మాజీ మంత్రి**

మెదక్, ఏప్రిల్ 21 :'నువ్ టచ్ చేయాల్సింది మా ఎమ్మెల్యేలను కాదు.. బాధల ఉన్న రైతులను టచ్ చెయ్.. ఆరు గ్యారెంటీలను టచ్ చెయ్..' అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హితవు పలికారు. 'మా ఎమ్మెల్యేలను కొంటే ఇద్దరిని కొనొచ్చు. కానీ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కొనలేవు. కేసీఆర్‌ను తిట్టుకుంట కాలక్షేపం చేసుడు కాదు.. ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టు. ఆరు గ్యారెంటీలు అమలు చెయ్యి. లేదంటే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెడుతరు' అని ఘాటుగా హెచ్చరించారు. మెదక్ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, చంద్రాగౌడ్, ర్యాకల శేఖర్‌గౌడ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'మాట తప్పుడు, అబద్ధాలాడుడు నీ నైజం, అబద్ధాలాడడంలో నీకు ఆస్కార్ అవార్డు ఇయ్యాలె. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నవ్.. తీసుకున్నవా? వంద రోజుల్లో మీరు చేస్తామన్న హామీలు ఏమైనయ్?' అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి హరీశ్ ధ్వజమెత్తారు.

# దేశ ప్రజల కష్టార్జితం చొరబాటుదారుల పాలే



**జైపూర్, ఏప్రిల్ 21:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే, ప్రజల ఆస్తులు, భూమి, బంగారాన్ని ముస్లింలకు పంచేస్తుందని వ్యాఖ్యానించారు. ఆదివారం రాజస్థాన్‌లోని జాలోర్‌లో ఆయన ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ%ొా% 'ఇంతకుముందు వాళ్లు(కాంగ్రెస్) అధికారంలో ఉన్నప్పుడు దేశ సంపదలో మొదటి హక్కు ముస్లింలకే అని చెప్పారు. అంటే ఈ సంపద మొత్తాన్ని వారు ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి, చొరబాటుదారులకు పంచేస్తారు.మీ కష్టార్జితాన్ని చొరబాటుదారులకు పంచేందుకు మీరు అంగీకరిస్తారా?' అని ప్రశ్నించారు. 'తల్లులు, చెల్లెళ్ల దగ్గర ఉన్న బంగారం లెక్క తీస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెప్తున్నది. ఈ సంపదను పంచేస్తారు. సంపదపై ముస్లింలకే మొదటి హక్కు ఉంటుందని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం చెప్పింది. ఈ అర్బన్ నక్సల్స్ ఆలోచన నా తల్లులు, చెల్లెళ్ల మంగళసూత్రాలను కూడా వదలదు' అని మోదీ పేర్కొన్నారు. మోదీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ తప్పుబట్టింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హిందూ, ముస్లిం అనే పదాలనే పొందుపర్చలేదని ఆ పార్టీ నేత పవన్ ఖేరా పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజల ఆస్తులు భూములు, బంగారాన్ని ముస్లింలకు పంచేస్తుంది లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే, ప్రజల ఆస్తులు, భూమి, బంగారాన్ని ముస్లింలకు పంచేస్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజల ఆస్తులు భూములు, బంగారాన్ని ముస్లింలకు పంచేస్తుంది**

# ప్రచారంలో జోరు



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో ఊరూరు.. గడప గడపకూ తిరిగి ప్రచారం చేసేంత సమయం లేదు. ప్రతి గ్రామాన్ని చేరుకోవడం కూడా సాధ్యం కాదు. ఎండల తీవ్రత మరింత ప్రతికూలంగా మారింది. ఈ క్రమంలో ఓట్ల సాధనకు పలువురు అభ్యర్థులు దగ్గరి మార్గాన్ని ఎంచుకుంటున్నారు. మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దీనికోసం పార్టీలతో సంబంధం లేకుండా స్థానికంగా బలమున్న ప్రజాప్రతినిధులపై దృష్టి పెట్టారు. ఒకవైపు ప్రచారం నిర్వహిస్తూనే గంపగుత్తగా ఓట్లు తమ ఖాతాలో వేసుకునే వ్యూహాలకు పదును పెడుతున్నారు. కొన్ని నెలల్లో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా ఉంటామనే భరోసా ఇస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కొన్ని నెలల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో వ్యయం తాము భరిస్తామంటూ పలువురు లోక్‌సభ అభ్యర్థులు స్థానిక నేతలకు మాట ఇస్తున్నారు. పార్టీల్లో పలుకుబడి ఉన్న అభ్యర్థులైతే ఒకడుగు ముందుకేసి.. సీటు ఇప్పించి గెలిపించే బాధ్యత తీసుకుంటామని, ఇప్పుడు మాత్రం గట్టెక్కించాలని కోరుతున్నట్లు తెలిసింది. దీంతో మండలాలు, పెద్ద గ్రామాల్లో గట్టి పట్టున్న ఎంపీపీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు డిమాండ్ పెరిగింది. కొన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో అభ్యర్థులు వారితో నేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు నెలల క్రితమే సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటికీ పట్టున్న వారిని కొన్ని చోట్ల దగ్గరికి తీస్తున్నారు. మున్సిపాలిటీలు, నగరపాలికల్లో ప్రస్తుత కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో పాటు మాజీల నివాసాలకు వెళ్లి ఎన్నికల్లో సాయం కోరుతున్నారు. ఉత్తర తెలంగాణకు చెందిన ఓ అభ్యర్థి రెండు రోజుల క్రితం రెండు మూడు శాసనసభ నియోజకవర్గాలకు ఒకటి చొప్పున సమావేశాలు పెట్టి మద్దతు కూడగట్టారు. ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా ప్రతినిధులను పిలిపించి మాట్లాడారు. కొందరిని హైదరాబాద్‌లోని తన ఇంటికి కూడా పిలిపించుకున్నారు. వారు ఆ అభ్యర్థి ముందు భారీ డిమాండ్లనే ఉంచినట్లు తెలిసింది. మరోసారి కలిసినప్పుడు చర్చిద్దామని, మీ కష్టం ఎక్కడికీ పోదంటూ వారికి గట్టి భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ఉత్తర తెలంగాణలోనే మరో అభ్యర్థి ప్రతి రోజు ఉదయం స్థానిక ప్రజాప్రతి నిధులను నివాసానికి పిలిపించుకుని భేటీ నిర్వహిస్తున్నారు. సొంతపార్టీ ప్రజాప్రతినిధులతో మంతనాలు పూర్తయ్యాక వారి ఫోన్ల నుంచి ఇతర పార్టీలకు చెందిన స్థానిక నేతలతో మాట్లాడించి మద్దతు కూడగడుతున్నట్లు తెలిసింది. వీలైతే తమ పార్టీలో చేరాలని లేదంటే బయటి నుంచి గుట్టుగా ఓట్లు పడేలా చూస్తే చాలని కోరి.. తగిన హామీలు ఇస్తున్నట్లు సమాచారం. ఎప్పుడూ 'లోకల్' నాయకులను పట్టించుకోని ఆయన ఇప్పుడు పిలిచి పెద్దపీట వేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

# ఎంపి అభ్యర్థులు అంతా కోటీశ్వరులే



## కొందరేమో ఇల్లు వాహనం లేదని వెల్లడి

## అఫిడవిల్ల సమర్పణలో ఆస్తుల వివరాలు ప్రకటన

**హైదరాబాద్:** ఎన్నికల అఫిడవిట్లలో అభ్యర్థుల ఆస్తులు, అప్పుల లెక్కలు చూపాల్సి ఉంటుంది. దీంతో ప్రతి ఒక్కరూ అఫిడవిట్లను దాఖలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటిదాకా నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో దాదాపు అందరూ కోటీశ్వరులే ఉన్నారు.
నామినేషన్లతో పాటు వారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. రూ.కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులు కలిగిన అభ్యర్థులు కొందరు తమకు సొంతిళ్లు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం.
ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఆయన సతీమణి రూ.1.20 కోట్లు బాకీ ఉన్నారు. రూ.18.89 కోట్ల విలువైన స్థిరచరాస్తులు కలిగిన ఒవైసీ లోక్‌సభ ఇచ్చే వేతనంతోనే జీవనం సాగిస్తున్నారు. ఎంఐఎం తరఫున హైదరాబాద్ ఎంపీగా నామినేషన్ దాఖలు చేసిన అసదుద్దీన్ తన ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. దాని ప్రకారం.. ప్రస్తుతం శాస్త్రిపురం మైలార్‌దేవ్‌పల్లిలోని తమ నివాసం మొత్తం విస్తీర్ణం 1,30,680 ఎస్ఎఫ్టి ఉండగా, ఇందులో 36,250 భవన నిర్మాణం ఉందని తెలిపారు. ఇందులో తనకు 3/4, భార్యకు నాలుగోవంతు వాటా ఉందన్నారు. 36,250 ఎస్ఎఫ్టీలో చేపట్టిన భవన నిర్మాణ ఖర్చులో తన భార్య వాటా కింద తనకు రూ.1.20 కోట్లు బాకీ ఉందన్నారు. హైదరాబాద్‌లోని మిస్రీగంజ్‌లో 3843 ఎస్ఎ?ఫటి స్థలంలో మరో నివాసం ఉందన్నారు. ఈ భవనాన్ని రూ.2.04 కోట్లకు కొనుగోలు చేయగా ప్రస్తుత విలువ దాదాపు రూ.19.65 కోట్లు ఉందని తెలిపారు. మొత్తం రూ. 2.88 కోట్ల విలువైన చరాస్తులు, రూ.16.01 కోట్ల స్థిరాస్తులు కలిపి మొత్తం రూ.18.89 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని తెలిపారు. తన పేరున రూ.4.30 కోట్లు, భార్య పేరుతో రూ. 2.75 కోట్ల చొప్పున మొత్తం రూ.7.05 కోట్ల అప్పులున్నాయన్నారు. లోక్‌సభ ఇచ్చే వేతనమే తన జీవనాధారమని పేర్కొన్నారు. తన వద్ద రూ.2లక్షలు, తన భార్య వద్ద రూ. 50వేలు నగదు ఉండగా.. మూడు బ్యాంకుల్లో కలిపి రూ.1.56 కోట్లు, తన భార్య పేరున ఒక బ్యాంకులో రూ.1.30 లక్షలున్నాయని ప్రకటించారు. తనతోపాటు కుటుంబసభ్యుల పేరిట ఎలాంటి వాహనాలు లేవని తెలిపారు. భార్య పేరిట రూ. 14.41 లక్షల విలువైన 20 తులాల బంగారం ఉందని వెల్లడించారు. ఇక, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, హైదరాబాద్‌లో తనపై మొత్తం 5 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని ప్రకటించారు., ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు దంపతుల వద్ద సుమారు ఏడు కిలోల బంగారం ఉంది. వినోదరావు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆ దంపతులకు రూ.16.23 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులో వినోదరావు పేరిట రూ.11.65 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులోని రూ.7.04 కోట్ల చరాస్తుల్లో రూ.1.90 కోట్లు విలువ చేసే మూడున్నర కిలోల బంగారం, రూ.1.82 లక్షల విలువైన 32.700 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు సతీమణి పేరిట రూ.1.92 కోట్లు విలువ చేసే 3.261 కిలోల బంగారం, రూ.19.66 లక్షల విలువైన 29.800 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు పేరిట రూ.3.42లక్షల అప్పులు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన కుటుంబానికి రూ.1.41 కోట్లు ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తన మీద 3 ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు తెలిపారు. రూ.16500 నగదు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తనతోపాటు తన కుటుంబంలో ఎవరికీ సొంత వాహనాలు లేవని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి సొంతిల్లు లేదు. తన కుటుంబానికి రూ.3,31,71,049 ఆస్తులు ఉన్నాయని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.71,28,903 లక్షల చరాస్తులు, రూ.35 లక్షల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొనగా, తన భార్య ఆశ్లేషారెడ్డి పేరిట రూ.1,90,42,146 చరాస్థులు, రూ.35ల క్షల విలువ చేసే స్థిరాస్థులు ఉన్నట్లు తెలిపారు. వంశీకి సంబంధించి రూ.15.92 లక్షలు విలువ చేసే 240 గ్రాముల బంగారు, తన భార్యపై రూ.99.54 లక్షలు విలువ చేసే 1500గ్రాముల నగలు, రూ.75 లక్షలు విలువ చేసే వజ్రాల నగలు ఉన్నట్లు పేర్కొన్నారు. తన స్వగ్రామం అప్పారెడ్డిపల్లిలో 5 ఎకరాలు, తన భార్య పేరిట మరో 5 ఎకరాల భూమి ఉన్నదని వెల్లడించారు. తనకు ఒక ఫార్చునర్ కారు, రూ. 20.76 లక్షల కారు లోను ఉందని వెల్లడించారు. భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తన కుటుంబానికి రూ.46,99,78,409 ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఆయన పేరున స్థిర, చరాస్థులు మొత్తం రూ.35,03,18,818, ఆయన భార్య అనిత పేరు మీద రూ.11,96,59,593 ఉన్నాయని తెలిపారు. తనకు రూ.1,28,17,844 అప్పు ఉండగా, భార్యకు రూ.1,93,83,212 అప్పులున్నాయని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన గడ్డం వంశీకృష్ణ కోటీశ్వరుడే కానీ ఆయనకు సొంత కారు లేదు. వంశీకృష్ణ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయనకు రూ.21,59.73,094 స్థిర, చరాస్తులు ఉన్నాయి. స్థిర ఆస్తుల విలువ రూ.4,17,05,497 కాగా, ఆయన భార్య పేరిట రూ.52,03,178 విలువైన ఆస్తులు ఉన్నాయి. అలాగే రూ.6.83 కోట్ల విలువైన రుణాలు ఉన్నాయి. వంశీకృష్ణ పేరిట రూ.17,42,67,687 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఆయనపై ఎలాంటి కేసులు లేవు. పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తనకు రూ.1,30,34,911 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.40 లక్షలు, భార్య పేరిట కోటి 23 లక్షల స్థిర ఆస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన పేరిట రూ.90,34,911, భార్య పేరిట రూ.2,69,25,849 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. తన వద్ద రూ.20 వేలు, భార్య వద్ద రూ.15 వేలు నగదు ఉందన్నారు. తనకు రెండు ఇన్నోవా వాహనాలు, భార్యకు ఒక బొలేరో వాహనం ఉన్నాయని, తనపై ఎలాంటి కేసుల్లేవని పేర్కొన్నారు. తనకు రూ.28,75,465, భార్య పేరిట రూ.1,74,81,512 అప్పులు ఉన్నాయని ఈశ్వర్ వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి తమ దంపతులకు రూ.4,53,55,087 విలువైన ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన వద్ద రూ.70 వేలు, భార్య వద్ద రూ.25 వేలు నగదు ఉన్నదని తెలిపారు. అలాగే తమ కుమార్తె వద్ద రూ.15 వేలు, కొడుకు వద్ద రూ.10 వేలు ఉన్నట్లు చూపించారు. తన పేరిట వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో కలిపి రూ.18.71 లక్షలు ఉన్నాయని, భార్య కావ్య పేరిట రూ.2.38 లక్షలు ఉన్నట్లు చూపించారు. భార్య పేరు మీద 1.63 కోట్ల అప్పు ఉన్నట్లు తెలిపారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని అఫిడవిట్‌లో వివరించారు. నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు రూ.3,85,90,017 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. చీమన్‌పల్లిలో 25 ఎకరాల భూమి, భార్య పేరు మీద 6 ఎకరాల 21 గుంట భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్‌లో ఒక ఇల్లు, రాజేంద్రనగర్‌లో 500 గజాలు, కొండాపూర్‌లో 100 గజాలు, జక్రాన్‌పల్లిలో 6 ఎకరాల 20 గుంటల భూమి, బీబీపూర్‌లో 3 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు.

# శకుంతలదేవి స్ఫూర్తితో గణితంపై ఆసక్తిని పెంచుకోవాలి.

**- సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఏప్రిల్ 21:** గణితమే జీవితంగా భావించిన అపర మేధావి, విద్యార్థి దశ నుండి గణితం పట్ల ఆసక్తితో క్లిష్టమైన గణిత సమస్యలకు సైతం అవలీలగా సమాధానం చెప్పగల ప్రతిభను పెంపొందించుకున్న మానవ గణన యంత్రం శకుంతల దేవి స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ప్రపంచ ప్రసిద్ధ గణిత, ఖగోళ జ్యోతిష్య శాస్త్రవేత్త, 'హ్యూమన్ కంపూటర్' శకుంతల దేవి 11వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శకుంతల దేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం నర్సయ్య మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో గణితమే ఘనమైన పాత్ర పోషిస్తుందని, చుట్టూ ఉన్నదంతా అంకెలు, సంఖ్యలు, గణితమే అని ఐదో యేటనే సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తింపు పొంది, పిన్న వయసులో ఆమె క్యూబ్ మూలలను లెక్కించడం, గణిత సమస్యలు పరిష్కరించి, గణిత విజ్ఞానాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్న ప్రజ్ఞశీలి అన్నారు. శతాబ్దంలో ఏ తేదీని అయినా ఏ రోజో చెప్పగలిగిన అసాధారణ మేధావి, 'మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మానవ కంప్యూటర్ శకుంతల దేవి ప్రపంచ ప్రసిద్ధ గణిత మేధావిగా కీర్తి పొందిందన్నారు. నేటి విద్యార్థులు గణితం పట్ల గల భయాన్ని వీడి ఆసక్తితో ప్రయత్నిస్తే జీవితంలో మంచిస్థాయిలో స్థిరపడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఏ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్శణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహిం చలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీ ఆడింది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడింది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు
ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి.



# వంటగ్యాస్ కస్టమర్లకు కేంద్రం కీలక ప్రకటన..

వంటగ్యాస్ కస్టమర్లకు అలర్ట్. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పలు పథకాల కింద గ్యాస్ సబ్సిడీ అందిస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల స్కీమ్ కింద వంటగ్యాస్‌పై రూ.300 సబ్సిడీ ఇస్తుంది. ఇదే సమయంలో రాష్ట్రాలు కూడా తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఆఫర్ చేస్తున్నాయి. అయితే దీని కోసం కస్టమర్లు.. గ్యాస్ సిలిండర్ పొందాలంటే బయోమెట్రిక్ అప్డేట్ చేయాల్సి ఉంటుంది. దీనికి మార్చి 31 ఆఖరి తేదీ.

ఈ రోజుల్లో దాదాపు ప్రతి ఇంట్లో ఒక గ్యాస్ సిలిండర్ ఉంటుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి.. ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని కింద గతంలో గ్యాస్ సిలిండర్‌పై రూ. 200 సబ్సిడీ ఇచ్చేవారు. తర్వాత ఇది రూ. 300కు పెరిగింది. అంటే రెగ్యులర్ సిలిండర్ల కంటే రూ. 300 తక్కువతో గ్యాస్ సిలిండర్ పొందొచ్చు. అయితే ఇటీవలి కాలంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ ఆఫర్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇలా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందాలంటే.. కచ్చితంగా బయోమెట్రిక్ అప్డేట్ చేసి ఉండాలి. అంటే గ్యాస్ కనెక్షన్ తీసుకున్న ఆఫీసుల వద్ద వినియోగదారులు కేవైసీ అప్డేట్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆయిల్ కంపెనీలు మార్చి 31లోగా ఈ ప్రాసెస్ పూర్తి చేయాలని పేర్కొన్నాయి.



వంటగ్యాస్‌పై సబ్సిడీ కొనసాగించాలనుకునేవారు బయోమెట్రిక్ చేసుకోవాలి. గతంలో డిసెంబర్ 31 లాస్ట్ డేట్ అనే మాట వినిపించింది. దీంతో అప్పుడే గ్యాస్ ఏజెన్సీల దగ్గర జనం క్యూ కట్టారు. తర్వాత ఇంకా గడువు ఉందని తెలిసిందే. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కూడా మహాలక్ష్మి పథకం కింద రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పిన తర్వాత చాలా మంది కేవైసీ అప్డేట్ కోసం క్యూ కట్టారు. ఈ క్రమంలోనే ఇప్పుడు మార్చి 31లోగా కేవైసీ అప్డేట్ చేసుకుంటేనే బెటర్ అనేది తెలుస్తోంది. ఆ తర్వాత అప్డేట్ చేసుకునేందుకు అవకాశం ఉందా లేదా అనేది స్పష్టత లేదు. అందుకే వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవడం ఉత్తమం అనే వాదన వినిపిస్తోంది.

పలు రిపోర్ట్స్ ప్రకారం.. సగటున 50-70 శాతం వరకు కస్టమర్లు బయోమెట్రిక్ అప్డేట్ చేస్కున్నారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి చమురు కంపెనీలు మార్చి 31లోగా కస్టమర్స్ బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలని స్పష్టం చేశాయి. దీనిని ఏజెన్సీల దగ్గరికి వెళ్లి ఆఫ్‌లైన్‌లో లేదా.. మొబైల్‌లో ఆన్‌లైన్‌లోనే చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే దీని కోసం భారత్ గ్యాస్, హెచ్పీ గ్యాస్ వంటివి కొత్త యాప్స్ కూడా తీసుకొచ్చాయి.

ఆన్‌లైన్‌లో కేవైసీ అప్డేట్ చేసుకోవాలనుకుంటే.. ముందుగా వెబ్‌సైట్‌కు వెళ్లాలి.

మీ గ్యాస్ కనెక్షన్ భారత్ గ్యాస్ ఇలా ఏదైతే అది ఎంచుకోవాలి. పక్కన పేరుతో కూడిన గ్యాస్ సిలిండర్ బొమ్మ కనిపిస్తుంది. దానిపై సెలక్ట్ చేయాలి. దాంట్లోనే అన్ని వివరాలు ఉంటాయి. అక్కడ ఒక ఫారం ఓపెన్ అవుతుంది. మొబైల్ నంబర్, కస్టమర్ నంబర్, ఇలా అన్నీ నింపాలి. తర్వాత ఆధార్ ధ్రువీకరణ చేసుకోవాలి. మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేస్తే కేవైసీ పూర్తయినట్లే.

# ఆధార్ కార్డ్ పోయిందా? ఏం కంగారు పడొద్దు..

ఆధార్ కార్డు భారత పౌరులకు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అన్నింటికీ గుర్తింపు కార్డుగా, ఇతర ప్రూఫ్‌గా పనిచేస్తుంది. సంక్షేమ పథకాల ప్రయోజనాలకు కూడా ఇది తప్పనిసరి. అలాంటి ఆధార్ కార్డును చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. అయితే కొందరు దీనిని పోగొట్టుకుంటుంటారు. ఎక్కడైనా మర్చిపోతారు. అప్పుడు కార్డు తిరిగి పొందొచ్చని తెలుసా? ఎలాగో చూద్దాం. భారతదేశంలో ఆధార్ కార్డు అనేది అత్యున్నత గుర్తింపు కార్డు అని చెప్పొచ్చు. ప్రజలందరి దగ్గరా ఇది తప్పనిసరిగా ఉండాలి. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ  దీనిని జారీ చేస్తుంటుంది. గుర్తింపు కార్డుగా, అడ్రస్ ప్రూఫ్‌గా పని చేస్తుంది. ఇంకా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల ప్రయోజనాల్ని పొందాలన్నా ఆధార్ కార్డు కావాల్సిందే. ఒక్కో వ్యక్తికి 12 అంకెల ప్రత్యేక నంబర్‌తో ఆధార్ కార్డు కేటాయిస్తుంది ప్రభుత్వం. ఏ ఒక్కరికీ నంబర్ ఒకేలా ఉండదు. దీంట్లో పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగము,




మొబైల్ నంబర్, వేలిముద్రలు, ఐరిస్, ఇతర వివరాలన్నీ ఉంటాయి. మనం ఒకవేళ ఇతర ప్రాంతానికి వెళ్లినా.. వేరే చోటుకు ఉద్యోగరిత్యా బదిలీ అయినా మార్పులు చేసుకునే వీలుంటుంది. ఇంకా ఏదైనా మిస్టేక్స్ ఉన్నా అప్డేట్ చేసుకోవచ్చు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ఆధార్ కార్డును జాగ్రత్తగా కాపాడుకోవాలి. కొందరు నిర్లక్ష్యంగా ఉండి దీనిని పోగొట్టుకుంటుంటారు. లేదా ఎక్కడైనా మర్చిపోతుంటారు. అలాంటి సమయంలో వెంటనే కొత్త కార్డ్ కోసం అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో కేటాయించిన 12 అంకెల నంబర్‌తోనే దీనిని జారీ చేస్తారు. ఆధార్ కార్డు నంబర్ మారదు. పోగొట్టుకున్న కార్డులో ఉన్న మాదిరిగా మీ పూర్తి పేరు, మొబైల్ నంబర్ లేదా ఇ- మెయిల్ ఐడీ ఎంటర్ చేయాలి. తర్వాత క్యాప్చా కోడ్ నోదు చేస్తే.. మొబైల్ నంబర్‌కు ఓటీపీ వెళ్తుంది. దానిని ఎంటర్ చేయాలి. ఓటీపీ ఎంటర్ చేశాక.. మీకు ఓటీపీ వస్తుంది. దానిని అనుసరించి కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ సేవలు పొందాలంటే.. మొబైల్ నంబర్ ఆధార్ కార్డుకు కచ్చితంగా అనుసంధానం అయి ఉండాలి. ఒకవేళ మొబైల్ నంబర్.. ఆధార్ కార్డుతో లింక్ కాకపోయినా ఇబ్బంది లేదు. ఇతర పద్ధతుల్లో ఆధార్ కార్డు పొందొచ్చు. ప్రింట్ ఆధార్ సేవ ఉపయోగించి.. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్‌లోని ఆపరేటర్ సహాయంతో ఆధార్ నంబర్ తిరిగి పొందొచ్చు. ముందు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాన్ని సందర్శించాలి. మీ పేరు, ఇతర డీటెయిల్స్ తెలియజేయాలి. వేలి ముద్రలు, ఐరిస్ ఉపయోగించి బయోమెట్రిక్ పరిశీలిస్తారు. తర్వాత ఇ-ఆధార్ ప్రింట్ అవుట్ ఇస్తారు.

# దడ పుట్టిస్తున్న బంగారం ధర..



పసిడి ప్రియులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు బంగారం కొనాలని ఆలోచించాలంటేనే భయమేస్తోంది. రేట్లు అలా పెరుగుతున్నాయ్ మరి.. వడివడిగా రూ. 70 వేల మార్కువైపు దూసుకెళ్తోంది. కిందటి రోజు ఒక్కసారిగా ఏకంగా 10 గ్రాములపై రూ. 1420 పెరగడం గమనార్హం.

అంతకుముందు కూడా రికార్డు స్థాయిలో పెరిగిన సంగతి తెలిసిందే. బంగారం కొనాలని అనుకునేవారికి పెద్ద షాకులు తగులుతున్నాయి. ఇప్పుడు కొనాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిందే. రికార్డు స్థాయిలో గోల్డ్ రేట్లు పెరుగుతుండటం గమనార్హం. ఇన్ని రోజులు పెరిగింది ఇక తగ్గుతుందిలే అనుకునే పరిస్థితులు కనిపించట్లేదు.

చూస్తుంటే.. రోజు గడిచేకొద్దీ మళ్లీ మళ్లీ పెరుగుతూనే ఉంది. స్వల్పంగా తగ్గినా మరుసటి రోజు అంతకు ఎన్నో రెట్లు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను వరుసగా 5వ సారి కూడా స్థిరంగానే ఉంచినప్పటికీ .. ఈ ఏడాది కనీసం 3 సార్లు అయినా వడ్డీ రేట్లు తగ్గిస్తుందని సంకేతాలు ఇచ్చింది. దీంతో డాలర్, బాండ్ ఈల్డ్స్ విలువ పడిపోయి.. బంగారం ధర పెరుగుకుంటూ పోతోంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో కూడా రికార్డు స్థాయిలో పసిడి ధరలు పెరుగుతున్నాయి. ఇప్పుడు ఎక్కడ బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనేది మనం తెలుసుకుందాం.

అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2234.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. కిందటి రోజుతో పోలిస్తే భారీగా పెరిగిందన్నమాట. మరోవైపు స్పాట్ సిల్వర్ ధర ఔన్సుకు 24.99 డాలర్ల వద్ద ఉంది. ఇక డాలర్ పడిపోతున్న క్రమంలో రూపాయి విలువ భారీగా పతనం అవుతోంది. ప్రస్తుతం డాలర్‌తో చూస్తే మారకం విలువ రూ. 83.378 వద్ద ఉంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో రేట్లు పెరుగుతున్న క్రమంలో దేశీయంగా కూడా అదే రీతిలో బంగారం రేట్లు రికార్డు గరిష్టాలకు చేరాయి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రేటు చుక్కలు చూపిస్తోంది. 22 క్యారెట్ల బంగారం ధర ఇప్పుడు ఒక్కరోజే హైదరాబాద్‌లో రూ. 1300 పెరిగి తులానికి రూ. 63 వేల మార్కుకు చేరడం గమనార్హం. అంతకుముందు రోజు రూ. 350 పెరిగిన సంగతి తెలిసిందే. 22 క్యారెట్ల బంగారాన్ని ఆభరణాల తయారీ కోసం ఉపయోగిస్తారు.

మరోవైపు 24 క్యారెట్స్ పుత్తడి రేటు హైదరాబాద్‌లో ఒక్కరోజులో రూ. 1420 ఎగబాకి ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 68,730 వద్ద ఉంది. ఇది కిందటి రోజు రూ. 380 పెరిగింది. ఇక ఢిల్లీ మార్కెట్లో బంగారం ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయి. ఇక్కడ తులం గోల్డ్ ధర ప్రస్తుతం తులానికి రూ. 1300 పెరిగి రూ. 63,150 వద్ద ఉండగా.. ఇదే సమయంలో 24 క్యారెట్ల పుత్తడి ధరలు రూ. 68,880 పలుకుతోంది.

బంగారం ధరలు భారీగా పెరిగినప్పటికీ.. వెండి రేట్లు మాత్రం స్వల్పంగా పెరగడం విశేషం. దేశ రాజధాని ఢిల్లీలో కేజీ వెండి రేటు తాజాగా రూ. 300 పెరిగి ప్రస్తుతం రూ. 77,800 మార్కు వద్ద ఉంది. హైదరాబాద్‌లో చూసినట్లయితే ఇవాళ రూ. 300 ఎగబాకి ప్రస్తుతం కేజీకి రూ. 80,800 పలుకుతోంది.

# ఏకంగా 3.5 లక్షల ఐటీ ఉద్యోగులకు స్పెషల్ ట్రైనింగ్!

ప్రముఖ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే తమ కంపెనీలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ఉంటుందని అదిరే శుభవార్త అందించగా.. ఇప్పుడు మరో విషయాన్ని వెల్లడించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి డిమాండ్ పెరుగుతున్న క్రమంలో ఈ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపింది. ఇతర ఐటీ కంపెనీలు ఈ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టిన క్రమంలో తామూ ఆ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అందిపుచ్చుకునే విషయంలో దేశీయ ఐటీ దిగ్గజం అయిన టీసీఎస్ ముందు వరుసలో నిలుస్తోంది. ఇప్పటి వరకు జనరేటివ్ ఏఐ నైపుణ్యంలో దాదాపు 3.5 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ ఇప్పి ంచినట్లు తాజాగా వెల్లడించింది. ఈ ఏడాది జనవరిలో 1.5 లక్షల మందికి శిక్షణ ఇచ్చినట్లు తొలుత వెల్లడించింది టీసీఎస్. ఆతర్వాత మరికొం త మందికి ట్రైనింగ్ ఇప్పించిం ది. ఇలా ఇప్పటి వరకు మొత్తం గా 3.5 లక్షల మందికి జనరేటివ్ ఏఐ విభాగంలో ప్రాథమిక నైపుణ్య శిక్షణ ఇచ్చినట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటి వరకు 3.5 లక్షల మంది జనరేటి వ్ ఏఐ శిక్షణ పూర్తి చేసుకున్న క్రమంలో కంపెనీలోని సగానికి పైగా ఉద్యోగులు ఈ రంగంలో నైపుణ్యం సాధించినట్ల యింద ని టీసీఎస్ పేర్కొంది. ఏఐ విష యంలో టీసీఎస్ ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటూ వస్తోంది. క్లౌడ్, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ విషయంలో కస్ట మర్ అవసరాలకు అనుగుణంగా ఆయా విభాగాల కోసం ప్రత్యేక బిజినెస్ యూనిట్‌ను తొలుత ఏర్పాటుచేసిన కంపెనీ సైతం టీసీఎస్ కావడం గమనార్హం.

# విమానంలో మహిళకు ఊహించని అనుభవం

ఇటీవలి కాలంలో విమానాల్లో తరచూ రకరకాల సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రయాణికులు, ఎయిర్‌లైన్ సిబ్బంది, ఎయిర్ లైన్ సంస్థలు చేస్తున్న కొన్ని పనులు తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతుండటంతో అసలు విమానాల్లో ప్రయాణించాలంటేనే జనం బెంబేలెత్తిపోతున్నారు. తాజాగా ఓ మహిళ తనకు.. విమానంలో ఎదురైన భయంకరమైన సంఘటనను మీడియాకు వెల్లడించింది.  విమానంలో తనకు జరిగిన ఓ అనూ హ్యమైన సంఘటనను తాజాగా ఓ మహిళ.. మీడియా ముందు వెల్లడిం చింది. జనవరిలో జరిగిన భయానక అనుభవాన్ని తాజాగా పంచుకుంది. బ్రా వేసుకోలేదని.. ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనను బెదిరించినట్లు ఆ మహిళ వెల్లడించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఈ సంఘటన అమెరికాలో చోటు చేసుకుంది. లిసా ఆర్చ్ బోల్డ్ అనే 38 ఏళ్ల మహిళ డెల్టా ఎయిర్‌లైన్స్ సిబ్బందిపై తీవ్ర ఆరోపణలు చేశారు. తాను బ్రా ధరించని కారణంగా తనను విమానం నుంచి దింపేస్తామన్నారని హెచ్చరించారని పేర్కొంది. ఇది ముమ్మాటికీ వివక్షేనని మండిపడింది. తాను బ్యాగీ జీన్స్, లూజ్ టీ షర్ట్ వేసుకుని లోపల బ్రా వేసుకుండా విమానం ఎక్కినట్లు లిసా ఆర్చ్ బోల్డ్ తెలిపింది. అది గమనిం చిన డెల్టా ఎయిర్‌లైన్స్ మహిళా సిబ్బంది తనను అడ్డుకున్నట్లు తెలిపింది. అయితే తన ఎద భాగం బయటికి కనిపించక పోయిప్పటికీ వారు అభ్యంత రం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. డీజే అయిన ఆర్చ్‌బోల్డ్.. అమెరికాలోని సాల్ట్ లేక్ సిటీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకు డెల్టా ఎయిర్‌లైన్స్ విమానంలో ప్రయాణి స్తుండగా.. ఈ ఘటన జరిగింది. ఈ అనూహ్య సంఘటన జనవరిలో జరిగిందని.. తాజాగా లాస్ ఏంజెల్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపింది. విమాన సిబ్బంది తనతో అలా చెప్పడం వల్ల తీవ్ర అవమానంగా అనిపించిందని ఆవేదన వ్యక్తం చేసింది. తాను మహిళను కానని భావిం చి వారు తన పట్ల అలాంటి వ్యాఖ్యలు చేసినట్లు అనిపించిందని పేర్కొంది. తాను బ్రా ధరించక పోవడం వల్ల తన ఎద భాగం బహిర్గతం అయిందని.. అది ఆక్షేపణీయంగా ఉందని.. అందుకే తనను విమానంలోకి అనుమతించబో మని డెల్టా ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనకు చెప్పినట్లు గుర్తు చేసుకుంది. టీ షర్ట్‌పై జాకెట్ వేసుకుంటేనే విమానంలో ప్రయాణించడానికి అనుమతిస్తామని చెప్పినట్లు పేర్కొంది. ఈ ఘటనపై చర్చించేందుకు డెల్టా ఎయిర్‌లైన్స్ కంపెనీ ప్రెసిడెంట్‌తో సమావేశం కావాలని నిర్ణయించుకుని.. బాధిత మహిళ తరపున డెల్టా ఎయిర్‌లైన్స్‌కు ఓ లాయర్ లేఖ రాశారు. టీ షర్టులపై పురుషులు ఎలా జాకెట్లు వేసుకుంటారో అలా మహిళలు వేసుకోవాల్సిన అవసరం లేదని ఆ లాయర్ వాదించారు. ఒకవేళ భద్రతాపం్మైన ముప్పు ఉంటేనే ప్రయాణికులను విమానం దింపాలి కానీ.. ఇలాంటి వాటికి దింపేస్తారా అని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశం తర్వాత డెల్టా ఎయిర్‌లైన్స్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ఎట్టకేలకు ఆర్చ్ బోల్డ్‌కు సదరు ఎయిర్‌లైన్స్ క్షమాపణలు చెప్పింది.

**బ్రా ధరించలేదని తన పట్ల ఎయిర్ లైన్స్ సిబ్బంది అమర్యాదగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేసింది. ఫ్లైట్ కూడా ఎక్కవద్దని అడ్డుకున్నారని పేర్కొంది. విమాన సిబ్బంది చేష్టలతో తీవ్ర అసహనానికి గురైన ఆ మహిళ లాస్ ఏంజెల్స్‌లో మీడియాకు జరిగిన ఆ సంఘటనను వివరించింది.**

# నగ్నంగా మహిళను ఊరేగించిన ఫోటోకు అవార్డు..

ఇజ్రాయెల్ హమాస్ మధ్య కొన్ని నెలలుగా యుద్ధం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇరు వర్గాల సైనికులతోపాటు వేలాది మంది పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలోనే యుద్ధం ప్రారంభంలో ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాదులు చేసిన అకృత్యాలకు సంబంధించిన ఓ ఫోటోకు తాజాగా ఫోటో ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం ప్రస్తుతం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

ప్రస్తుతం హమాస్ మిలిటెంట్లను అంతం చేయడమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దళాలు తీవ్రంగా విరుచుకుపడుతున్నాయి. గాజాలో అణువణువూ వెతుకుతూ హమాస్ కమాండర్లను వెంటపడి మరీ హతమార్చుతున్నారు. అయితే ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు మొదట్లో చేసిన దాడులు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర విమర్శలకు తావిచ్చారు. దీంతో వాటికి ప్రతీకారంగా హమాస్ అంతానికి ఇజ్రాయెల్ కంకణం కట్టుకుంది. ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు.. పౌరులను చిత్రహింసలు పెట్టిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు దాడి చేసిన సమయంలో ఓ మహిళను కిడ్నాప్ చేసి నడిరోడ్లపై నగ్నంగా ఊరేగిస్తూ గాజా స్ట్రిప్‌కు తీసుకెళ్లింది. తాజాగా ఆ ఫోటోకు తాజాగా ఫోటో ఆఫ్ ది ఇయర్‌గా నిలవడం తీవ్ర దుమారానికి కారణం అయింది. హమాస్ అకృత్యాలకు సజీవ సాక్ష్యంగా నిలిచిన ఓ చిత్రానికి ఉత్తమ ఫోటో అవార్డు దక్కడం తీవ్ర వివాదానికి కారణం అయింది. ఆ ఫోటోకు ప్రథమ బహుమతి ఇవ్వడంపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. గతేడాది ఇజ్రాయెల్‌పై దాడికి పాల్పడిన హమాస్ మిలిటెంట్లు.. ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి నరమేధం సృష్టించారు. ఇజ్రాయెల్‌తోపాటు ఇజ్రాయెల్ గడ్డపై ఉన్న విదేశీ పౌరులను కూడా హమాస్ ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి గాజాకు తీసుకెళ్లి బంధించారు.

## ఫోటో ఆఫ్ ది ఇయర్‌గా గుర్తింపు

ఆ సమయంలోనే జర్మనీ పర్యాటకురాలు షానీ లౌక్‌ను బంధించి నగ్నంగా వీధుల్లో ఊరేగించారు. ఈ దుశ్చర్యకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రపంచ దేశాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. సోషల్ మీడియా వేదికగా హమాస్ ఉగ్రవాదులపై తీవ్ర ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. దీంతో హమాస్ ఉగ్రవాదులను అణిచివేయాలనే వాదనలు వెల్లువెతత్తాయి. తాజాగా ఆ ఫోటోకు ఓ కాంపిటిషన్‌లో ఉత్తమ చిత్రం అవార్డు దక్కడం వివాదానికి కారణం అయింది.


ఇటీవల అమెరికాకు చెందిన డొనాల్డ్ డబ్ల్యూ.రెనాల్డ్స్ జర్నలిజం ఇన్‌స్టిట్యూట్.. వివిధ కేటగిరీల్లో పిక్చర్స్ ఆఫ్ ఇయర్ ఇంటర్నేషనల్ అవార్డులను ప్రకటించింది. ఇందులో ఓ ఫోటోకు గాను అసోసియేటెడ్ ప్రెస్‌కు మొదటి బహుమతి లభించింది. షానీ లౌక్‌ను హమాస్ మిలిటెంట్లు నగ్నంగా ఊరేగించిన ఫోటోకు ఈ అవార్డు రావడం పట్ల నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వార్త కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెట్టింట భారీగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఒక మహిళను నగ్నంగా ఊరేగించిన ఘటనకు సంబంధించిన ఫోటోను ఉత్తమ ఫోటోగా ఎంపిక చేయడం ఏంటని నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫోటోను అవార్డు ఆర్గనైజర్లు తొలుత బ్లర్ చేయకుండానే ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేయడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఆ తర్వాత దాన్ని తొలగించారు. ఇజ్రాయెల్‌లో సూపర్‌నోవా మ్యూజిక్ ఫెస్టివల్ జరుగుతున్న సమయంలో 2023 అక్టోబరు 7 వ తేదీన హమాస్ మిలిటెంట్లు ఆ ఈవెంట్‌పై దాడికి తెగబడ్డారు. గాజా స్ట్రిప్‌కు సరిహద్దుకు సమీపంలో హమాస్ ఉగ్రవాదులు చేసిన భీకర దాడిలో ఘటనా స్థలంలోనే 260 మంది పౌరులు దుర్మరణం పాలయ్యారు. కొందర్ని బందీలుగా చేసి.. హమాస్ ఉగ్రవాదులు గాజాకు తీసుకెళ్లారు.

# బెంగళూరు వాసులకు మరో తలనొప్పి.. ఏడేళ్లలో అత్యధికం

**కర్ణాటక రాజధాని బెంగళూరు పేరు చెబితేనే ట్రాఫిక్ సమస్యలు గుర్తుకువస్తాయి. సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పిలుచుకునే బెంగళూరులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఐటీ ఉద్యోగులు భారీగా నివసిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే బెంగళూరు నగరంలో ట్రాఫిక్ కష్టాలు అంతా ఇంతా ఉండవు. కిలోమీటర్ దూరం ప్రయాణించాలంటే వాహనాల మధ్య గంటల తరబడి ఇరుక్కుపోవాల్సి ఉంటుంది. రోడ్లపైకి వస్తే తిరిగి ఎప్పుడు ఇంటికి వెళ్తామో కూడా తెలియని పరిస్థితులు బెంగళూరు నగరంలో కనిపిస్తూ ఉంటాయి. ఇక వేసవి రాకముందే బెంగళూరులో నీటి సంక్షోభం తలెత్తింది. గత 2 నెలల నుంచి బెంగళూరు వాసులు నీళ్లు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్‌తో అవస్థలు పడుతున్న బెంగళూరు వాసులకు నీటి కటకట మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అయింది.**

దేశంలోనే అత్యంత రద్దీ నగరాల్లో బెంగళూరు ఒకటి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి జనం బెంగళూరులో నివసిస్తున్నారు. దీంతో బెంగళూరు నగరం అంటేనే ట్రాఫిక్ అని నగరవాసులు భయపడతారు. దీనికితోడు గత రెండు నెలలుగా అక్కడ తీవ్ర నీటి కొరత ఏర్పడింది. దీంతో బెంగళూరు వాసులు నీరు లేక అల్లాడిపోతున్నారు. ఇప్పటికే ట్రాఫిక్, నీటి కొరతతో సతమతం అవుతున్న బెంగళూరు వాసుల నెత్తిపై తాజాగా మరో పిడుగు పడింది. ఇంతకీ ఆ పిడుగు ఏంటి. వారు ఏ సమస్యతో బాధపడుతున్నారు.

కర్ణాటక రాజధాని బెంగళూరు పేరు చెబితేనే ట్రాఫిక్ సమస్యలు గుర్తుకువస్తాయి. సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పిలుచుకునే బెంగళూరులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఐటీ ఉద్యోగులు భారీగా నివసిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే బెంగళూరు నగరంలో ట్రాఫిక్ కష్టాలు అంతా ఇంతా ఉండవు. కిలోమీటర్ దూరం ప్రయాణించాలంటే వాహనాల మధ్య గంటల తరబడి ఇరుక్కుపోవాల్సి ఉంటుంది. రోడ్లపైకి వస్తే తిరిగి ఎప్పుడు ఇంటికి వెళ్తామో కూడా తెలియని పరిస్థితులు బెంగళూరు నగరంలో కనిపిస్తూ ఉంటాయి. ఇక వేసవి రాకముందే బెంగళూరులో నీటి సంక్షోభం తలెత్తింది. గత 2 నెలల నుంచి బెంగళూరు వాసులు నీళ్లు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్‌తో అవస్థలు పడుతున్న బెంగళూరు వాసులకు నీటి కటకట మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అయింది. ఇదే కాకుండా ఇప్పుడు బెంగళూరులో దంచికొడుతున్న ఎండలు వారికి మరో తలనొప్పిగా మారింది. వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతతో సతమవుతున్న బెంగళూరు నగరాన్ని ప్రస్తుతం ఎండలు ఊపిరితీసుకోనీయడం లేదు. నీటి సంక్షోభం మధ్య ప్రస్తుతం నగరంలో వడగాలులు, ఉష్ణోగ్రతలు నగరవాసులను తీవ్ర ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎప్పుడూ లేని విధంగా గత ఏడేళ్లలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు



నమోదవుతున్నాయి. కర్ణాటక రాష్ట్ర సహజ విపత్తు పర్యవేక్షణ కేంద్రం చెప్పిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది ఉష్ణోగ్రతల పెరుగుదల అసాధారణంగా ఉందని పేర్కొన్నారు. గత ఏడేళ్లలో ఈ ఏడాది మార్చిలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయ ని వెల్లడించింది. మార్చి 28 వ తేదీ బెంగళూరులో ఏకంగా 37.9 డిగ్రీ సెల్సియస్‌కి ఉష్ణోగ్రత చేరుకుంది. గతే ఏడాది మార్చి 28 వ రోజు 37.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఇక బెంగళూరులో నీటి సమస్య, పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు నిపుణులు పలు కారణాలు చెబుతున్నారు. రుతుపవనాలకు ముందు ఈ ఏడాది వర్షాలు పడకపోవడం, రోజురోజుకూ పెరుగుతున్న పట్టణీకరణ, పెరిగిన కాంక్రీట్ నిర్మాణాల కారణంగా ఏర్పడే అర్బన్ హీట్ ఐలాండ్ ప్రభావం ఉందని చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నందున.. అధికారులు బెంగళూరు వాసులకు పలు సూచనలు చేస్తున్నారు. ఇంట్లోనే ఉండాలని, తగినంత నీరు తీసుకోవాలని హీట్ వేవ్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎండ ఎక్కువగా ఉండే మధ్యాహ్న సమయాల్లో బయటికి వెళ్లకుండా ఉండాలని పేర్కొంటున్నారు. తేలికైన, శ్వాసక్రియకు అనువుగా ఉండే దుస్తులు ధరించాలని.. సూచిస్తున్నారు. ఇక ఇప్పటికే నీరు లేక అల్లాడిపోతున్న బెంగళూరు వాసులు పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఈ సమస్య మరింత తీవ్రం అవుతుందని భయపడుతున్నారు. మరోవైపు రుతుపవనాలు రావాలంటే మరో 2 నెలలు ఆగాల్సి ఉండటంతో అప్పటివరకు బెంగళూరు నగరవాసుల నీటి కష్టాలు ఇప్పుడప్పుడే తీరేలా కనిపించడం లేదు.

# నల్లటి అందాల శిల్పం



మ్యూజిక్ వీడియోలతో పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ షెహనాజ్ గిల్. నటిగా, మోడల్ గా కూడా సుపరిచితురాలు అయిన షెహనాజ్ గిల్ అందాల ఆరబోత ఫోటోలతో నెట్టింట తెగ సందడి చేస్తూ ఉంది. తాజాగా మరోసారి అందాల షో చేసింది.మూడు పదుల వయసులో షెహనాజ్ అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా అందాల శిల్పం అనిపించేట్టుగా అందంగా, ఆకర్షణీయంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. ఇంతటి అందం నీకే సొంతం అన్నట్టు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.విభిన్నమైన డిజైనర్ బ్లాక్ డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ, థైస్ అందాలను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన షెహనాజ్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఇంతటి అందగత్తెకు నటిగా దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రాలేదు అంటూ కొందరు ఈ ఫోటోలని చూస్తూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.2019 లో హిందీ బిగ్ బాస్ సీజన్ 13 లో పాల్గొని మూడో స్థానంలో నిలవడం ద్వారా సోషల్ మీడియాలో మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అవ్వడంతో సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉంటాయి.

# లక్ష టికెట్లు బుక్... అరవ ఒక్కడు అదరగొట్టుడు!



మహేష్ బాబుకు సూపర్ స్టార్ ఇమేజ్ ను తెచ్చి పెట్టిన సినిమాల్లో ఒక్కడు ప్రధానమైన సినిమా అనడంలో సందేహం లేదు. గుణశేఖర్ దర్శకత్వంలో ఎంఎస్ రాజు నిర్మించిన ఒక్కడు సినిమా టాలీవుడ్ లో అప్పటి వరకు ఉన్న పలు రికార్డులను బ్రేక్ చేసింది. భారీ బడ్జెట్ తో రూపొంది, భారీ వసూళ్లు రాబట్టింది.సినిమాలో చూపించిన ప్రతి పాయింట్ కూడా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. అందుకే ఒక్కడు భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఒక్కడు సినిమా తెలుగు లో హిట్ నేపథ్యంలో తమిళంలో విజయ్ హీరోగా గిల్లీ పేరుతో రీమేక్ చేశారు.విలన్ గా ప్రకాష్ రాజ్ ను కొనసాగించి, హీరోయిన్ గా భూమిక ప్లేస్ లో త్రిషను నటింపజేశారు. కథ, కథనం ఏ మాత్రం మార్చకుండా మక్కీకి మక్కీ దించేశారు. అయినా కూడా తెలుగు ఒక్కడు వచ్చిన రేంజ్ లో గిల్లీ రాలేదు అనేది అప్పట్లో సినీ విశ్లేషకుల వాదన.గిల్లీ ని తమిళ ప్రేక్షకులు అప్పట్లో విపరీతంగా ఆదరించారు. రెండు దశాబ్దాల క్రితం వచ్చిన గిల్లీ సినిమాను తమిళనాట రీ రిలీజ్ చేశారు. భారీ ఎత్తున చేసిన ప్రచారం నేపథ్యంలో విడుదలకు రెండు రోజుల ముందే దాదాపుగా బుక్ మై షో ద్వారా 60 వేల టికెట్లు అమ్ముడు పోయాయి.విడుదల సమయం కు లక్ష టికెట్లకు పైగా అమ్ముడు పోయాయి అంటూ సమాచారం. చెన్నై లో ఏకంగా 300 షో లు వేయడం జరిగింది. విజయ్ ఫ్యాన్స్ గిల్లీ సినిమాకు మరోసారి బ్రహ్మరథం పట్టారు. తమిళనాట భారీ ఎత్తున విడుదల అయిన గిల్లీ సినిమాకు భారీ ఎత్తున వసూళ్లు నమోదు అయినట్లు తెలుస్తుంది.మొత్తానికి మన ఒక్కడు సినిమాను తమిళ ప్రేక్షకులు ఓన్ చేసుకున్న విధానం చూస్తూ ఉంటే ముచ్చటేస్తుంది. తెలుగు లో హిట్ అయిన సినిమా లు చాలా తమిళనాట బొక్క బోర్లా పడ్డాయి. కానీ గిల్లీ మాత్రం అక్కడ భారీ విజయాన్ని సొంతం చేసుకుని, రీ రిలీజ్ లోనూ అదరగొట్టడం విశేషం.

# దిల్‌రాజును పక్కన పెట్టిన నక్కిన

## హాట్ టాపిక్‌గా మారిన తాజా ఘటనలు



రవితేజ కథానాయకుడిగా 'ధమాకా' లాంటి పెద్ద విజయాన్ని నమోదు చేసుకున్న దర్శకుడు నక్కిన త్రినాద రావు, ఇప్పుడు సందీప్ కిషన్ తో సినిమా చెయ్యడానికి సమాయత్తం అవుతున్నారు. ఈ సినిమా ఈనెల 23న అధికారికంగా ప్రారంభించాలని చిత్ర నిర్వాహకులు భావిస్తున్నారు అని తెలిసింది. 'ఊరు పేరు భైరవకోన' నిర్వాహకులు అయిన, ఏకె ఎంటర్ టైనమెంట్స్, రాజేష్ దందా మళ్ళీ సందీప్ కిషన్ తో ఈ సినిమా చేస్తూ ఉండటం విశేషం. ఇంతవరకు బాగానే వుంది, ఇందులో మరి దిల్ రాజు కి ఎందుకు కోపం అని అనుకుంటారేమో? నక్కిన త్రినాథ రావు తన 'ధమాకా' విజయం తరువాత నిర్మాత దిల్ రాజు కి సినిమా చెయ్యాలని అడ్వాన్స్ తీసుకున్నారు అని తెలిసింది. అయితే కథానాయకుడు ఎవరూ దొరకకపోవడంతో ఆ సినిమా అలా వాయిదా పడుతూ వస్తోంది. దిల్ రాజు తో సినిమా చేసిన తరువాత, నక్కిన తన తరువాత సినిమా చేసుకోవాలి. కానీ ఇప్పుడు దిల్ రాజుతో సినిమా చెయ్యకుండానే సందీప్ కిషన్ తో, ఏకె ఎంటర్ టైన్మెంట్స్ కి చేస్తున్నారు. అయితే దిల్ రాజు ఇప్పుడు సైలెంట్ గా ఊరుకుంటారా, లేక ఏదైనా అడ్డుపుల్ల వేస్తారా అని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. ఇదే దిల్ రాజు దర్శకుడు పరశురామ్ పెట్ల, విజయ్ దేవరకొండ తో సినిమా అధికారికంగా ప్రకటించినప్పుడు అగ్ర నిర్మాత అల్లు అరవింద్ తనతో చెప్పకుండా దర్శకుడు పరశురామ్ దిల్ రాజు తో సినిమా చెయ్యడం వలన, అప్పుడు దిల్ రాజు, పరశురామ్ అయిన విషయం అందరికీ తెలిసిన విషయమే.

# విక్రమార్కుడు సీక్వెల్‌కు రంగం సిద్ధం




తెలుగులో 'విక్రమార్కుడు 2', హిందీలో 'రౌడీ రాథోడ్ 2' సినిమాల కోసం కథ సిద్ధమైంది. ఆర్టిస్ట్‌ల ఎంపిక పూర్తి కాగానే సినిమాకు సంబంధించి అప్‌డేట్ వస్తుంది' అని అన్నారు నిర్మాత కె.కె.రాధా మోహన్ అన్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై వరుసగా సినిమాలు నిర్మిస్తున్న ఆయన హిందీలో చేసిన తొలి చిత్రం 'రుస్లాన్'. ఆయుష్‌శర్మ కథానాయకుడు. సుశ్రీ మిశ్రా కథానాయిక. జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. కరణ్.బి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకొస్తోందీ సినిమా. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రచయిత విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఈ సినిమా టీజర్‌ని చాలాసార్లు చూశా. చూసిన ప్రతిసారీ కొత్త కోణం కనిపిస్తోంది. సల్మాన్‌ఖాన్‌తో సినిమా జరుగుతున్నప్పుడు సెట్లో ఆయుష్‌ని చూశా. దర్శకత్వ శాఖలో పనిచే?సవారు.

# ఆ రోజు వచ్చింది.. సంతోషంలో లావణ్య త్రిపాఠి



అందాల రాక్షసి సినిమాతో తెరంగేట్రం చేసిన ముద్దుగుమ్మ లావణ్య త్రిపాఠి తక్కువ సమయంలోనే టాలీవుడ్ ప్రేక్షకులతో నిజంగానే అందాల రాక్షసి ఈ అమ్మడు అనిపించుకుంది. తన అందంతో పాటు నటనతో మెప్పించి పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది.అదృష్టం కలిసి రాకపోవడంతో ఈ అమ్మడు నటించిన సినిమాల్లో కొన్ని నిరాశ పరచడం, దాంతో ఆఫర్స్ తగ్గడం జరిగింది. అయినా కూడా నిరుత్సాహ పడకుండా సినిమాల్లో ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో ప్రేమ వివాహం తర్వాత కూడా లావణ్య త్రిపాఠి కెరీర్ ను కొనసాగిస్తూ ఉంది.సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకునే లావణ్య త్రిపాఠి తాజాగా పింక్ కలర్ చీర కట్టి, మ్యాచింగ్ చెవి దిద్దులు పెట్టుకుని చిరు మందహాసం తో చూపరుల దృష్టిని ఆకర్షించింది. చీర కట్టు లో లావణ్య త్రిపాఠి ని చూస్తూ ఉంటే చూపు తిప్పుకోలేకుండా ఉన్నాం అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.ఈ ఫోటోకు లావణ్య ఇన్ స్టాగ్రామ్ లో... చిన్ననాటి జ్ఞాపకాలు, అమ్మ యొక్క పింక్ చెవి దిద్దులు లు ధరించాను. నేను ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న రోజు వచ్చింది. ఇకపై ఇవి నావే అంటూ చాలా సంతోషంగా లావణ్య త్రిపాఠి కామెంట్ పెట్టింది.తల్లి చెవి దిద్దులను పెట్టుకున్న లావణ్య త్రిపాఠి మురిసిపోవడం చూసి నెటిజన్స్ కూడా ఫిదా అవుతున్నారు. తల్లిపై లావణ్య కు ఉన్న అభిమానం మరియు ప్రేమ ఇందులో కనిపిస్తున్నాయి అంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నా ప్లేస్‌లో దీపిక చేరింది ఆమె ఎప్పుడూ కృతజ్ఞతగా ఉండాలి



బాలీవుడ్ నటి కరీనా కపూర్ దీపిక పదుకొణెపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తానొక ప్రాజెక్ట్ వదులుకున్నానని, ఆ అవకాశం దీపికను వరించిందని ఆమె అన్నారు. కాబట్టి దీపిక తనకు కృతజ్ఞతలు చెప్పాలని నవ్వుతూ అన్నారు. ఇంతకీ ఆ సినిమా ఏంటి అన్నది తాజా ఇంటర్వ్యూలో చెప్పారామె. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన 'రామ్ లీలా' . రణ్‌వీర్ సింగ్, దీపికా పదుకొణె ముఖ్య పాత్రధారులు. ఈ సినిమా షూట్‌లోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఇదిలా ఉండగా, 'రామ్‌లీలా' హీరోయిన్‌గా మొదట అవకాశం తనకే వచ్చిందని తాజాగా కరీనా కపూర్ తెలిపారు. 'నేను విధిరాతను నమ్ముతుంటా. మనకు ఏదైతే రాసి పెట్టి ఉంటుందో తప్పకుండా అది జరిగి తీరుతుంది. అన్నీ అందరికీ రాసి ఉండవు. ఆ సినిమా అవకాశం వచ్చినప్పుడు అనుకోని కారణాలతో దానిని అంగీకరించలేదు. దాంతో ఆ అవకాశం దీపికను వరించింది. అలా, రణ్‌వీర్‌తో ఆమె తొలిసారి వర్క్ చేశారు. వాళ్లిద్దరి రిలేషన్‌కు పరోక్షంగా నేనే కారణం. కాబట్టి వాళ్లిద్దరూ నాకు కృతజ్ఞతలు చెప్పాలి' అని కరీనా చమత్కరించారు. అలాగే గతంలో వదులుకున్న కొన్ని చిత్రాల గురించి కూడా ఆమె మాట్లాడారు. 'కల్ హో నా హో'లో హీరోయిన్‌గా ఛాన్స్ వచ్చినప్పటికీ చేయలేదని అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేసి ఉంటే సైఫ్ అలీఖాన్‌తో తన బంధం ఎప్పుడో మొదలయ్యేదని అన్నారు. జీవితంలో ఎప్పటికీ సంజయ్ లీలా భన్సాలీ మూవీలో యాక్ట్ చేయనని గతంలో ఓ సందర్భంలో కరీనాకపూర్ చెప్పిన విషయం తెలిపిన సంగతి తెలిసిందే! 'దేవదాస్' చిత్రంలో ఆఫర్ ఇచ్చినట్టే ఇచ్చి లాగేసుకున్నారని, అది తననెంతో బాధించిందన్నారు. 'దేవదాస్' (2002) హీరోయిన్ పాత్రకు సంజయ్ లీలా భన్సాలీ మొదట నన్నే ఎంచుకున్నారు. స్క్రీన్ టెస్ట్ చేసి కాస్త అడ్వాన్స్ కూడా ఇచ్చారు.్÷నైల్‌గా నా స్థానం వేరే నటిని తీసుకున్నారు. కెరీర్ బిగినింగ్‌లోనే ఇలా జరగడం నన్నెంతో బాధించింది. ఒకవేళ నాకు వర్క్ లేకపోయినా.. ఆయన సినిమాలో మాత్రం నటించను' అని అన్నారు. అప్పట్లో ఈ వ్యాఖ్యలు బీటౌన్‌లో చర్చకు దారి తీశాయి.